

ఘనంగా పోషణ మాసోత్సవాలు

ప్రజాశక్తి - రాజోలు

ఎనిమిదో రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలను మంగళవారం బి.సావరం అంగన్‌వాడీ కేంద్రం- 2 వద్ద రాజోలు ఐసిడిఎస్ సిడిపిఒ సి.హెచ్ ఇందిర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమ శాఖ రీజనల్ డైరెక్టర్ సుజాత రాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆమె మాట్లాడుతూ కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబ సభ్యులంతా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవలసిన పోషకాహారం గురించి, తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించారు .అనంతరం 16 మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడియం రమాదేవి పూర్ణచంద్రావు, ఉప సర్పంచ్ రావూరి నాగబాబు, సొసైటీ అధ్యక్షుడు పెచ్చెట్టి శ్రీనివాస్, సూపర్ వైజర్లు సరస్వతి, హైమావతి, మున్నీస, చంద్రకళ, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్య ప్రయివేటీకరణ తగదు

- పిపిపి విధానం రద్దుకు జెడ్‌పి తీర్మానం
- అధికార, ప్రతిపక్ష నాయకుల వాగ్వాదం
- వాకౌట్ చేసిన వైసిపి జెడ్‌పిటిసిలు

ప్రజాశక్తి - కాకినాడ

వైద్య విద్య ప్రయివేటీకరణ తగదని జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం అభిప్రాయపడింది. వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రయివేట్ వ్యక్తులకు అప్పగింతను రద్దు చేయాలని జెడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మెజార్టీ సభ్యులు సమర్థించడంతో ఆమోదం పొందింది. ఈ విషయంపై అధికార ప్రతిపక్ష పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రస్తుతం సాగులో ఉన్న ఖరీఫ్ పంటలకు యూరియా, నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని సమావేశం అధికారులను కోరింది.

ఉమ్మడి తూర్పు గోదావరి జెడ్‌పి సర్వసభ్య సమావేశం మంగళవారం స్థానిక జెడ్‌పి జిఎంసి బాలయోగి సమావేశ మందిరంలో ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంఎల్‌సిలు సోము వీర్రాజు, అనంత సత్య ఉదయ భాస్కర్, పేరాబత్తుల రాజశేఖరం, కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి, రంపచోడవరం ఐటిడిఎ పిఒ బి.స్మరణ్‌రాజ్, తూర్పు గోదావరి జిల్లా డిఆర్‌ఒ టి.సీతారామమూర్తి, అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఆర్‌ఒ కె.మాధవి, ఎంఎల్‌ఎలు జ్యోతుల నెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జెడ్‌పి సిఇఒ వివిఎస్.లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తొలుత సోమవారం అనారోగ్యంతో మరణించిన కరప ఎంపిడిఒ బి.కృష్ణగోపాల్ మృతికి సంతాపం తెలిపారు. అనంతరం జెడ్‌పి ఛైర్మన్ అజెండా చర్చను ప్రారంభిస్తుండగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేట్ సంస్థలకు అప్పగించడం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య, నిరుపేదలకు వైద్య సాయం దూరం అవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేయాలని సభ తీర్మానం చేయాలని వైసిపి జెడ్‌పిటిసిలు డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఇప్పటికే రాష్ట్ర శాసన సభ, శాసన మండలిలో చర్చ జరిగి ప్రభుత్వం వివరణ ఇచ్చిన దృష్ట్యా జెడ్‌పి సమావేశంలో చర్చ అవసరం లేదని కూటమి పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. దీనిపై వైసిపి ప్రజాప్రతినిధులు నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. జెడ్‌పి ఛైర్మన్ వేణుగోపాలరావు వారికి నచ్చజెప్పి సభకు తిరిగి ఆహ్వానించి వైద్య కళాశాలల అంశంపై చర్చకు అనుమతించారు. పిపిపి విధానం పేరుతో వైద్య కళాశాలలను ప్రయివేట్ సంస్థల పరం చేయడం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులో ఉండదని, ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు సీట్లు, ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు అమలు కావని వైసిపి ప్రజాప్రతినిధులు వ్యతిరేకత వ్యక్తం చేయగా, నిధుల కొరతను అధిగమించి మెరుగైన వైద్య విద్య, వైద్య సేవలను సత్వరం పేదలకు అందుబాటులోకి తెచ్చేందుకే పిపిపి విధానం అవసరమని కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు సమర్థించారు. ఈ దశలో వైద్య కళాశాలలను పిపిపి విధానంలో అప్పగింతను రద్దు చేయాలని జెడ్‌పి ఛైర్మన్ ప్రవేశపెట్టిన తీర్మానం మెజారిటీ సభ్యుల మద్దతుతో ఆమోదం పొందింది. అనంతరం అంజెండా అంశాల చర్చలో వ్యవసాయం, ఇరిగేషన్, గిరిజన సంక్షేమం, వైద్యం, ఉపాధి హామీ తదితర అంశాలపై సభ్యులు రైతులు, ప్రజల సమస్యల పరిష్కారంపై సర్వసభ్య సమావేశం విస్తృతంగా చర్చించింది. తొలుత వ్యవసాయ శాఖ సమీక్షలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రైతులు ఖరీఫ్ పంటలకు ఎదుర్కొంటున్న యూరియా కొరతపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన మూడేళ్లలో యూరియా సరఫరా, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న కొరతకు కారణాలపై అధికారులను వివరణ కోరారు. కాకినాడ జిల్లా వ్యవసాయ అధికారి విజకుమార్ పరిస్థితిని సభ్యులకు వివరిస్తూ, 2023తో పోలిస్తే 2025 ఖరీఫ్‌లో 3 వేల మెట్రిక్ టన్నులు అధికంగా యూరియా పంపిణీ చేశారని, పానిక్ పర్చేజెస్ కారణంగా కొరత ఎదురవుతోందని తెలిపారు. ప్రస్తుతం యూరియా బఫర్ స్టాక్ ఉందని, రైతుల అవసరాలకు ఇబ్బంది లేదని ఆయన తెలిపారు. ఇరిగేషన్ అంశం చర్చలో ఈ ఖరీఫ్‌లో 4.79 లక్షల ఎకరాల్లో రైతులు పంటల సాగు చేపట్టగా, ఇప్పటి వరకూ 60 టిఎంసిల నీటిని సరఫరా చేశామని, ప్రస్తుతం గోదావరిలో చేరిన సర్‌ప్లస్ నీటిని 1300 క్యూసెక్కుల స్థాయిలో సరఫరా చేస్తున్నామని, సీలేరు జలాలను అగ్మెంట్ చేస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. గిరిజన సంక్షేమం అంశంపై చర్చలో గిరిజనలు సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు నెలల కొకసారి ఐటిడిఎ పాలక మండలి సమావేశాలు నిర్వహించాలని ఏజెన్సీ ప్రాంత జెడ్‌పిటిసిలు కోరారు. అందుకు ఐటిడిఎ పిఒ స్మరణ్‌రాజ్ అంగీకరించారు. వైద్య ఆరోగ్య సమీక్షలో ఇటీవల తుని ఏరియా ఆసుపత్రిలో ప్రసవించిన మహిళ మృతి చెందిన సంఘటనకు దారి తీసిన పరిస్థితులు, నిర్లక్ష్యంగా వ్యవహించిన వారిపైన చర్యలు చేపట్టాలని తొండంగి జెడ్‌పిటిసి కోరారు. ఈ అంశంపై జిజిహెచ్ వైద్యులతో విచారణ జరిపిస్తున్నామని, బాధ్యులైన వారిపై తగిన చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.



జెడ్‌పి సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి


గడియార స్తంభం సెంటర్లో నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

పని గంటల పెంపు తీర్మానంపై నిరసన

వెనక్కి తీసుకోవాలని సిఐటియు, వ్యవసాయ కార్మిక, రైతు, కౌలు రైతు సంఘాల డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మికుల యొక్క పని గంటలు పెంచుతూ రాష్ట్ర శాసనసభ తీర్మానం చేయడానికి నిరసిస్తూ సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు,కౌలు రైతు సంఘాలు మంగళవారం అమలాపురం గడియార స్తంభం సెంటర్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం, మాల మహానాడు, పౌర హక్కుల సంఘం, కెవిపిఎస్ సంఘాలు మద్దతు పలికాయి.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దురా ప్రసాద్ రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎం. వెంకటేశ్వరరావులు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు, దళిత సంఘాల నాయకులు గిడ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలన్నారు. అనేక పోరాటాల ఫలితంగా రక్తాన్ని చిందించి 18 గంటల పని దినాన్ని ఎనిమిది గంటల పని దినాలుగా పోరాడి సాధించుకున్నారని అన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం యొక్క ఒత్తిడికిలోనై ఎనిమిది గంటలు ఉన్న పని గంటలను 13 గంటలకు పెంచుతూ తీర్మానం చేయడం కార్పొరేట్ కంపెనీలకు మేలు చేకూర్చే విధంగా మానవ శ్రమను దోపిడీ చేసేందుకు ఈ పని గంటలు పెంపు జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై రోజురోజుకీ దాడులు పెరుగుతున్న నేపథ్యంలో రాత్రిపూట కూడా మహిళలతో పని చేయించే కుట్రకు చేస్తున్నారని ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. తక్షణం పనిగంటలు పెంచిన అసెంబ్లీ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, వ్యవసాయ కార్మిక,కౌలు రైతు సంఘం, కెవిపిఎస్, రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం, పౌరహక్కుల సంఘాల నాయకులు టి.నాగ వరలక్ష్మి, బి.సతీష్, నాగబాబు, సిహెచ్ బాబ్జి, జి.దైవ కప, విజయ పార్వతి, రత్నకుమారి, బుంగ సత్య నారాయణ, తాడి శ్రీరామ్మూర్తి, శెట్టిబత్తుల తులసి రావు, అమలుదాసు బాబురావు, రాంబాబు, జల్లి శ్రీను,పి. మురళి, జి.సత్యనారాయణ, సతీష్, దుర్గా మహేశ్వరి, విజయ, కాకి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే స్వచ్ఛాంధ్ర అవార్డు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అందరి సమిష్టి కృషి ఫలితమే ప్రతిష్టాత్మక 'స్వచ్ఛంధ్ర- స్వర్ణాంధ్ర అవార్డు" సాధ్యమైందని నగర పంచాయతీ ఛైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. నగర పంచాయతీ కార్యాలయం సమా వేశపు హాలు నందు మంగళవారం కమిషనర్ రవివర్మ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఛైర్మన్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా పరిసరాల పరిశుభ్రతతో పాటు సేంద్రియ పద్ధతులను అవలంబించి మహిళా సమాఖ్య సభ్యురాలు మట్టపర్తి కనక విజయలక్ష్మి ఇంటి డాబాపై ఉద్యాన పంటలను ఏడాది పొడవునా ఫలసాయం పొందేలా చేసిన కృషికి కలెక్టర్ చేతులు మీదుగా స్వచ్ఛాంధ్ర అవార్డును స్వీకరించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ యస్.భా స్కర్, వార్డు సచివాలయ సిబ్బంది, నగర పంచాయతీ సిబ్బంది, మెప్మా రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.


హర్షం వ్యక్తం చేస్తున్న ఛైర్మన్ తదితరులు

విజయవాడ ధర్నాకు తరలివెళ్లిన ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - మామిడికుదురు

ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే రాష్ట్రస్థాయి ధర్నాకు మామిడికుదురు నుంచి ఉపాధ్యాయులు మంగళవారం తరలివెళ్లారు విద్యాశాఖలో అసంబద్ధతను తొలగించాలని యూనియన్ నాయకులు కొమ్ముల వీర రాఘవరావు, కారుపల్లి కళ్యాణ్‌బాబు, మట్ట నాగరాజులు కోరారు. పలు డిమాండ్ల పరిష్కారం కోసం ఈ ధర్నా చేస్తున్నామని ఈ సందర్భంగా వారు అన్నారు.



పిహెచ్‌సిలో మాట్లాడుతున్న కెఎస్.శ్రీనివాస్

డ్రగ్స్ అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట పిహెచ్‌సిలో ఆశాడే సందర్భంగా మంగళవారం డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల విమోచన కేంద్రం, ఏరియా హాస్పిటల్ అమలాపురం వారిచే రోగులకు అందించే సేవలు గుర్తించి ఆశా వర్కర్లకు వివరించారు. ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ ఎం. శ్రీనుబాబు మాట్లాడుతూ మత్తు, డ్రగ్స్ వినియోగంతో యువత బానిసలై జీవితాలు పాడు చేసుకుంటున్నారు. వాటి నుంచి విముక్తి కల్పించేందుకు కౌన్సిలింగ్ మరియు చికిత్స దోహదపడుతుందన్నారు. పిఆర్ ఎడ్యుకేటర్ వి.లలిత మాట్లాడుతూ డ్రగ్స్‌కి బానిసలైన వారు దొంగతనాలు, హత్యలు, అసాంఘిక కార్యకలాపాలు, ఆత్మహత్యలు, వంటి దారుణ చర్యలకు పాల్పడే ప్రమాదము ఒదని తెలిపారు. ఈ సమస్యల నుండి బయట పడడానికి కౌన్సిలింగ్ వైద్య చికిత్స మరియు సామాజిక సహకారం అవసరమన్నారు. ఈ సందర్భంగా జిఎస్‌టిపై అవగాహన కల్పించారు.33 రకాల లైఫ్ సేవింగ్ మెడిసిన్లపై జిఎస్‌టి పూర్తిగా తొలగించారన్నారు. 12 శాతం జిఎస్‌టి ఉన్న వైద్య పరికరాలు కళ్ళ అద్దాలు, కాంటాక్టర్ లెన్స్, 12 శాతం నుంచి ఐదు శాతం కు తగ్గించారన్నారు. ఈ సమావేశంలో సిహెచ్ఒ బి.అప్పారావు, అశావర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సిజెఐపై దాడికి ఖండన



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - యంత్రాంగం

దేశ సర్వోన్నత న్యాయస్థానంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్‌పై న్యాయవాది దాడికి యత్నించడాన్ని సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు, న్యాయ వా దులు ఖండించారు. ఈ సందర్భంగా మంగళవారం నిరసన తెలిపారు.

అమలాపురం: సనాతన ధర్మానికి అవమానం జరిగిందన్న పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్‌పై రాకేష్ కిషోర్ అనే న్యాయవాది కోర్టులో అందరూ చూస్తుండగానే చెప్పు విసరటం దేశంలో నెలకొన్న దుస్థితికి అద్దం పడుతున్నది సిపిఎం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు అన్నారు. అమలాపురం సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ పాలనలో మతోన్మాదులు అన్ని వ్యవస్థలను ఇప్పటి వరకు ధ్వంసం చేస్తూ వచ్చారన్నారు. ఇప్పుడు బహిరంగంగా సనాతనధర్మ పరిరక్షణ పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే చెప్పు విసరటం రాజ్యాంగానికి, దేశ ప్రజలకు అవమానన్నారు. దోషులపై కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సనాతన ధర్మ వాదుల్ని అరికట్టాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు.

నేడు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై జరిగిన హేయమైన దాడిని ఖండిస్తూ బుధవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమలాపురం గడియార స్తంభం సెంటర్ వద్ద సాయంత్రం 4.30 గంటలకి నిరసన కార్యక్రమం ఉంటుందని కారెం వెంకటేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్యవాదులు కూడా పాల్గొని జయప్రదం చేయాలని మీడియా ద్వారా ప్రజా సంఘాల నాయకులన, స్థానిక ప్రజలను కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్, టి .నాగ వరలక్ష్మి, జిల్లా నాయకులు పీతల రామచంద్రరావు, తాడి శ్రీరామ్మూర్తి తదితరులు ఉన్నారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడి ఘటనను అమలాపురం బార్ అసోసియేషన్ న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం విధులు బహిష్కరించి న్యాయవాదులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు డి.బి.లోక్, చింతపల్లి అజయ్‌కుమార్, మాకిరెడ్డి ఆదినారాయణరావు, నందెపు చిన వెంకటేశ్వరరావు, దొమ్మేటి వెంకటే శ్వరరావు, యార్లగడ్డ రవీంద్ర, కుడుపూడి త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం**: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉండవల్లి గోపాలరావు ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ సందర్భగా గోపాలరావు మాట్లాడుతూ దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్‌ను బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుంచి సస్పెండ్ చేసి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు వరాహనరసింహమూర్తి, జాయింట్ సెక్రటరీలు పి.జానకి, ఎన్. శేషు కుమార్, ట్రెజరర్ చింతపల్లి శ్రీనివాసు, న్యాయవాదులు ఆర్ ఆర్‌కె, కొండేపూడి భరత్‌కుమార్, లఖాని పద్మ కమలకుమారి, కెవి వి.సత్యనారాయణ, సూరంపూడి గంగా ధరం, నల్లమిల్లి రామకృ ష్ణారెడ్డి, ములకల శ్రీహరి, దొమ్మాలపాటి సత్యనారాయణ, బొడ్డ పాటి సురేష్ కుమార్, ఎస్‌బి ఎస్.కుమార్‌స్వామి, కాకినాడ శ్రీని వాస్‌రావు, న్యాయవాదులు పాల్గొన్నారు. **కొత్తపేట**: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ కొత్తపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యములో కోర్టు ప్రాంగణం నందు మంగళవారం నిరసన తెలిపారు. కార్యక్రమం బార్ ప్రెసిడెంట్ నేతల మోహనరావు, సెక్రటరీ బండారు రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ బీర తాతారావు, ట్రెజరర్ గెడ్డం సంకురుడు లైబ్రరీ సెక్రటరీ దాసి బాల ప్రతాప్, యేలిశెట్టి వెంకటేశ్వరరావు, ఎటి ప్రభాకర్, కాకర రాజారావు, పట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు**: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్‌పై జరిగిన దాడి హేయమయిందని వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు చర్యలకు డిమాండ్ చేశారు. మంగళవారం వారి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద సుప్రీం కోర్టు సిజెఐ గవాయ్ పై జరిగిన దాడికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో లాయర్ వేమగిరి నరసింహమూర్తి, కొండే రామకృష్ణ, దడాల చంద్రరావు, దూలి జయరాజు, సాలి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే దీనిలో భాగంగా స్థానిక బారసోసియేషన్ సభ్యులు కోర్టు విధులను బహిష్కరించి తమ నిరసనను తెలియజేశారు. **రాజోలు:** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై సనాతన ధర్మం పేరుతో దాడికి యత్నించడం దేశ ప్రతిష్టను దెబ్బతీయడమేనని దళిత ప్రజాసంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజోలు పట్టణంలో సిపిఐ, దళిత చైతన్య వేదిక ఆధ్వర్యంలో దళిత ప్రజా సంఘాల నాయకులు జస్టిస్ గవాయ్‌పై దాడికి యత్నించిన సంఘటనను వ్యతిరేకిస్తూ రాజోలు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ ఇంచార్జ్ కుమారికి మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, నాయకులు దీపాటి శివప్రసాద్, బత్తుల మురళీకష్ణ, కొల్లాబత్తుల సతీష్, చిలకపాటి శ్రీధర్ కలిగితి పళ్ళం రాజు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** సిజెఐ బిఆర్.గవాయ్ పై దాడి చేసిన మతోన్మాద న్యాయవాదిని తక్షణమే అరెస్టు చేసి దేశ ద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డీ నాగేశ్వర రావు డిమాండ్ చేశారు. నగర పంచాయతి పరిధిలోని స్థానిక కోర్టు ప్రాంగణంలో మంగళవారం సిజెఐపై జరిగిన దాడిని నిరసిస్తూ న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో న్యాయవాదులు బార్ సెక్రెటరీ మట్టపర్తి వెంకటేశ్వరరావు, బీర ప్రసాద్ బాబు, దోనిపాటి ఆంజనేయులు, మధుర త్రివిక్రమ వరప్రసాదరావు, గ్రంధి వెంకట రామారావు, గుత్తుల శ్రీనివాసరావు, గోనమండ వెంకటేశ్వరరావు, అయినవిల్లి వలియా బాబా,తీరుకోటి శాంతి సుధా తదితరులు పాల్గొన్నారు.



కొత్తపేట కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ నిరసన


ముమ్మిడివరంలో బార్ అసోసియేషన్ నిరసన


అమలాపురం కోర్టు వద్ద న్యాయవాదుల నిరసన


రామచంద్రపురంలో న్యాయవాదుల నిరసన


ఆలమూరు తహశీల్దార్ ప్రకాష్‌బాబుకు వినతిపత్రం అందజేత

ఆశాల సమస్యలు పరిష్కరించాలి


కేశనకుర్రు పిహెచ్‌సి వద్ద ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

ప్రజాశక్తి- యంత్రాంగం

తమ సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని ఆశా వర్కర్లు డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో పిహెచ్‌సిల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం వైద్యాధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

ఐ.పోలవరం: రాష్ట్రవ్యాప్తంగా పిహెచ్‌సి వద్ద ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం పిలుపు మేరకు కేశనకుర్రు పి హెచ్ పి కేంద్రం మంగళవారం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేసి, వైద్య అధికారికి వినతి పత్రం సమర్పించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలు స్థితిగతులపై ఎప్పటికప్పుడు అధికారులకు తెలియపరుస్తూ గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు అరకొర వేతనాలు ఇస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్స్ కు కనీస వేతనాలు చెల్లించాలి అన్నారు. న్ని రకాల సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దహన సంస్కారాల ఖర్చు రూ.20 వేలు చెల్లించాలి, 5జి మొబైల్స్, సిమ్ కార్డ్స్, నాణ్యమైన యూనిఫామ్, పిహెచ్‌సికి వెళ్ళిన ప్రతి సందర్భంలో టిఎడిఎలు, ఎఎన్ఎం, జిఎన్ఎం శిక్షణ పొందిన ఆశా లకు పర్మినెంట్ పోస్టుల భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలన్నారు. పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశాల నియామకం జరగాలన్నారు. నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలి, రికార్డ్స్ మరియు అదనపు పనులు చేయిస్తున్న వారీ పై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.వెంకట లక్ష్మి, చెయ్యేటి కుమారి, వి.సుధారాణి, ఎం.మేరీ, వి.జ్యోతి, జె.అనంతలక్ష్మి, డి.సుశీల, ఐ.నాగమణి, జి.వరలక్ష్మి, డి.ధనలక్ష్మి రత్నం తది తరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం**: ఆశా వర్కర్ల డిమాండ్లు పరిష్కరించాలంటూ అచ్యు తాపురం పిహెచ్‌సిలో ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు సిద్ధాబత్తుల విజయ, బక్కి సత్య స్వరాజ్య రాణి తదితరులు ఎంపిహెచ్ఇఒ సిహెచ్.గోపాల కృష్ణకు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో ఎంపిహెచ్ఎస్ ఎల్. ప్రభావతి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


అచ్యుతాపురం పిహెచ్‌సిలో వినతి పత్రం అందజేత

మాజీ సిఎం జగన్‌ను కలిసిన పితాని బాలకృష్ణ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వైసిపి కేంద్ర కార్యవర్గ సభ్యునిగా నియమితులైన పితాని బాలకృష్ణ మంగళవారం తాడేపల్లిలో పార్టీ కార్యాలయంలో మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్.జగన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్‌కు పితాని బాలకృష్ణ పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ పటిష్టతకు కృషిచేయాలని బాలకృష్ణకు జగన్ సూచించారు. అనంతర వైసిపి స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఎంపి వైవి.సుబ్బారెడ్డి, అలాగే ఎంపి మిథున్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. వీరు బాలకృష్ణను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.


జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బాలకృష్ణ

జాతీయ ఉత్తమ అధ్యాపకునిగా సత్యప్రసాద్ ఎంపిక

ప్రజాశక్తి - రాజోలు

ఉన్నత విద్యా విభాగంలో జాతీయ ఉత్తమ అధ్యాపకునిగా మలికిపురం ఎమ్‌విఎన్, జెఎస్,ఆర్‌విఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎలక్ట్రానిక్స్, ఫిజిక్స్ అధ్యాపకుడు డాక్టర్ యర్రంశెట్టి విజయ్ సత్య ప్రసాద్ ఎంపికయ్యారు. అంతర్జాతీయ సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీస్ సంస్థ కార్యదర్శి టి.క్రాంతి కుమార్ నుంచి తనకు ఎంపిక పత్రం అందినట్లు మంగళవారం ఆయన చెప్పారు. ఈ నెల 12న విజయవాడలో జరిగే కార్యక్రమంలోఈ అవార్డును అందుకోవాలని ఆయనకి ఆహ్వానం అందిందన్నారు. సత్యప్రసాద్‌ను కళాశాల కర స్పాండంట్ ఎమ్‌వి.సత్య నారాయణమూర్తి, ప్రిన్సిపల్ ఎస్.ఆనందమహాని తదితరులు అభినందించారు.

నేరాలు ఘోరాలు

హత్య కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 3న తునిలో జరిగిన హత్య కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు డిఎస్‌పి శ్రీహరిరాజు తెలిపారు. మంగళవారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో ఈ కేసు వివరాలను ఆయన వెల్లడించారు. తుని రైల్వే ఫ్లయ్ ఓవర్ కింద యువకుని మృతదేహం ఉన్నట్లు వచ్చిన సమాచారంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. మృతదేహంపై గాయాలు ఉండటంతో హత్యగా నిర్ధారించి డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంలతో దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కేసులో మృతుడు నర్సీపట్నం మడలం ఎరకన్నపాలెంకు చెందిన తనార అప్పలనాయుడు(37)గా గుర్తించామని తెలిపారు. మృతుని వద్ద ఉన్న సెల్‌ఫోన్, నగదు కోసం ఆశపడి చిత్తు కాగితాలు వేరుకునే ఇద్దరు బొడ్డు సురేష్, తర్రా ప్రసాద్ ఇనుప రాడ్డుతో తలపై కొట్టి హత్య చేసినట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఆయన తెలిపారు.

ఆలయ కమిటీ సభ్యులపై కేసు

ప్రజాశక్తి - కోటనందూరు

మండలంలోని కెఇ.చిన్నిపాలెం గ్రామంలో విజయదశమి వేడుకల్లో అశ్లీల ప్రదర్శనలు నిర్వహించేలా ప్రోత్సహించిన ఆలయ కమిటీ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణమాచార్యులు తెలిపారు. విజయదశమి వేడుకల సందర్భంగా సోమవారం రాత్రి హిజ్రాలతో డాన్సుల ప్రదర్శన చేస్తున్నట్లు వచ్చిన సమాచారంతో దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో హిజ్రాలు పరారవ్వగా టాటా మ్యాజిక్ వ్యాన్‌తోపాటు, డిజె బాక్సులను స్వాధీనం చేసుకుని ఆలయ కమిటీ సభ్యులు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

వాహనం ఢీకొని ఒకరికి గాయాలు

ప్రజాశక్తి-గోపాలపురం

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని గుడ్డిగూడెం శివారులో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కామవరపుకోటకు చెందిన పలివెల సురేష్ వ్యవసాయ కూలి పనులు చేస్తుంటారు. దసరా సందర్భంగా తన భార్యాపిల్లలను మండలంలోని కరగపాడులో ఉన్న అత్తగారింటికి వచ్చారు. సోమవారం రాత్రి 9 గంటలు దాటిన తర్వాత సొంత ఊరు కామవరపుకోటకు బైకుపై బయల్దేరి వెళ్తుండగా గుడ్డిగూడెం శివారులో గుర్తు తెలీని వాహనం ఢీకొట్టింది. తలకు బలమైన రక్త గాయాలు కాగా వెంటనే అతనిని రాజమండ్రి సాయి హాస్పిటలకు తరలిచంగా పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపారు.

కాలువలోకి దూకిన బాలిక

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మోర్త గ్రామానికి చెందిన కొప్పుల పూజిత దమ్మెన్ను కాలువలోకి దూకిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. మండలంలోని ఒక ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. బాలిక కాలేజీ నుంచి సాయంత్రం ఇంటికి తిరిగి వెళుతూ దారిలో ఒకసారి బస్ ఆపమని కిందకు దిగి, పక్కనే ఉన్న కాలువలోకి దూకేసింది. ఉదయం యథావిధిగా కాలేజీకి వెళ్ళిన పూజిత సాయంత్రం తిరిగి వచ్చేటప్పుడు ఒక్కసారిగా కాలువలోకి దూకడం తోటి విద్యార్థులను దిగ్భ్రాంతికి గురి చేసింది. విద్యార్థిని పూజిత కోసం పోలీస్, రెవెన్యూ యంత్రాంగం గాలింపు చర్యలు చేపట్టారు. సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

13 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-రాజానగరం

రాజానగరం పౌర సరఫరాల శాఖ అధికారులు అక్రమంగా తరలిస్తున్న 13 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఎంఎస్ఓ గులుగూరి బాపిరాజు తెలిపిన వివరాలివి. మంగళవారం తెల్లవారు ఝామున అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్నారని సమాచారం రావడంతో దాడులు చేశామన్నారు. కృష్ణా జిల్లా ఉయ్యూరు నుంచి కాకినాడ జిల్లా పిఠాపురం వెళుతున్న ఒక వ్యాన్‌లో 13,750 కేజీల రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. బియ్యం విలువ రూ.6,32,500 ఉంటుందని, వ్యాన్‌ను సీజ్ చేసి బియ్యం యజమాని గొల్లప్రోలుకు చెందిన గారపాటి రాజు, వ్యాన్ డ్రైవర్ పిఠాపురం చెందిన కోరసిక విజయ్‌పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

బైకులు ఢీకొని ఇద్దరు మృతి

ప్రజాశక్తి-రాజానగరం

రెండు బైకులు ఎదురుగా అతి వేగంగా ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని నందరాడ శివారులో మంగళవారం చోటు చేసుకుంది. దీనిపై పోలీసులు తెలిపిన వివరాలివి.. రాజానగరం సుబ్బారావు కాలనీ చెందిన గుద్దిరెడ్డి సత్యనారాయణ (30) కోరుకొండ నుంచి బైకుపై ఇంటికి వస్తున్నాడు. కొవ్వూరుకు చెందిన మేర్ల శ్రీనివాస్(45) కోరుకొండ వైపు బైకుపై వెళుతున్నాడు. ఇద్దరూ వేగంగా వెళుతూ ఒకరికొకరు నందరాడ శివారులో ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు సత్యనారాయణకు జుట్టు కూలిగా పని చేస్తున్నారు. అతడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాలను రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు.


ఎసిమిషనరీని స్వీకరిస్తున్న ఛైర్మన్, ఇఒ

ఆలయానికి ఎసి బహూకరణ

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానికంగా ఉన్న శ్రీదేవి భూదేవి సమేత నవ జనార్దన స్వామి ఆలయానికి రూ.65 వేల విలువ గల ఎసిని పెనికేరుకు చెందిన అంగర శ్రీనివాసాచార్యులు (రిటైర్డ్ హెచ్ ఎం) మంగళవారం బహూ కరించారు. ఆలయ గర్భాలయంలో ఎసి లేకపోవడాన్ని ఆయన గుర్తించారు. మంగళవారం ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఆలయ ఇఒ బి.నరేంద్ర కుమార్‌లకు శ్రీనివాసాచార్యులు ఎసిని అందజేశారు. ఆయనను పలువురు అభినందించారు. కార్యక్రమంలో అర్చకులు అంగర భగవాన్ ఆచార్యులు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు బొబ్బారాంబాబు, అయినవిల్లి శ్రీనివాస్, ఏలూరు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వికాస సంస్థ కృషి అభినందనీయం

ప్రజాశక్తి - అమలాపురం


ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులతో కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

నిరుద్యోగ యువత ప్రగతి కోసం ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వికాస సంస్థ చేస్తున్న కషి అభినందనీయమని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన మినీ జాబ్ మేళాలో సుమారు 123 మంది అభ్యర్థులు హాజరు కాగా వీరికి ముఖాముఖి ఇంటర్వ్యూలు, అర్హత ధ్రువ పత్రాల పరిశీలన చేసి 81 మంది అభ్యర్థులను ఉద్యోగాల కల్పనకై ఎంపిక చేసి నియమాకపు ఉత్తర్వులు అందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు సేవా రంగాల సమన్వయం తో వికాస సంస్థ నిరుద్యోగ యువత భవిష్యత్తు కొరకు కషి చేస్తుందన్నారు. జాబ్ మేళా అనేది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ఒక అద్భుత కార్యక్రమమన్నారు. నిరుద్యోగ యువత ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగపరుచుకుని నైపుణ్యాలను పెంచు కోవడం ద్వారా అంచెలంచెలుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. యువత కెరీర్‌కు జాబ్‌మేళాలు ఉపకరిస్తాయని అన్నారు జాబ్‌మేళా ద్వారా వివిధ రంగాలో అవకాశాలను చేజిక్కిం చుకుని జీవన ప్రమాణాలు మెరుగు వచ్చుకోవాలన్నారు. జాబ్ మేళా నిర్వహణలో అర్హతా ప్రమాణాలు సాధారణంగా పదవ తరగతి ఉత్తీర్ణత నుంచి డిగ్రీలు వరకు మరియు వివిధ రకాల నైపుణ్యాల ఆధారంగా అభ్యర్థులు మంచి అవకాశాలను పొందాలన్నారు.. సమాజంలో నిరుద్యోగాన్ని తగ్గించేందుకు ప్రయివేటు సంస్థలు తమ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నా యని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. ఎంపికైన అభ్యర్థులు కంపెనీలకు వెళ్లిన తరువాత వారి యొక్క యోగ క్షేమాలను ఆయా కంపెనీల సహకారంతో పర్యవేక్షించాలని ఎవరికీ ఏ అసౌకర్యం కలుగ కుండా మానిటరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ వికాస సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వికాస పథక సంచాలకులు కెలచ్చారావు, మేనేజరు గోళ్ళ రమేష్, హెచ్‌ఆర్ పవన్‌కుమార్, ఎం.రవితేజ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత పాటించకపోతే ప్రజారోగ్యంపై ప్రభావం

ప్రజాశక్తి - అమలాపురం


హోటల్‌లో తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

హోటల్స్ ఆహార తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వంటి సమస్యలు ప్రజారోగ్యం మీద తీవ్ర ప్రభావం చూపుతాయని జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ హోటల్స్ ఆహార తయారీ వ్యాపారాలలో విపరీతమైన కల్తీ నాణ్యత లోపం నిల్వ సరుకుల సరఫరా జరుగుతోందని వెలువెత్తుతున్న ఫిర్యాదులపై జిల్లా యంత్రాంగం స్పందించి జెసి జిల్లాలోని ఆహార తయారీ కేంద్రాల తనిఖీకి ఆదేశం ారన్నారు. మంగ ళవారం జిల్లా వ్యాప్తంగా జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఏడు ముఖ్యమైన పట్ట ణాల్లో పౌరసరఫరాల శాఖ ఆహార భద్రత శాఖ తూనికల కొలతల శాఖల ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీలు జరిగాయన్నారు. దాదాపు 200 ప్రదేశాల్లో ఏకకాలంలో జరిగిన తనిఖీల్లో గుర్తించిన అనేక లోపాలపై తక్షణమే చర్య తీసుకున్నామని అన్నారు. ఈ విషయంలో జెసి స్పందిస్తూ ఎక్కడా కూడా ఆహార కల్తీలుగాని నాణ్యతలేని ఆహారాన్ని అనారోగ్యాన్ని కలిగించే ఆహారాన్ని సరఫరా చేయడాన్ని సహించబోమన్నారు. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని ఈ విధమైన తనిఖీలు విస్తృ తంగా చేపట్టనున్నట్లు తెలిపారు అన్ని హోటల్స్ రెస్టారెంట్లు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సూచించిన నియమాలను తప్పక పాటించాలన్నారు. కానీ కొన్ని చోట్ల ఈ నిబంధనలు పాటించకపోవడంతోఆహారం కల్తీ అవ్వడం లేదా నాణ్యత తగ్గడం జరుగుతోందన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ఆయా యజమాన్యాలు వ్యవహరిం చాలని ఆదేశించారు. నిల్వ మరియు కాలం చెల్లిన పదార్థాలు, హానికర పదార్థాలు ఆహార తయారీలో విని యోగించరాదన్నారు. నాణ్యత నియంత్రణ కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలకు ఆయా యాజ మాన్యాలు బాధ్యత వహిం చాల్సి ఉంటుం దన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే ఆహార కల్తీలో ఫుడ్‌సేఫ్టీ, తూనికలు కొలతలు విషయంలో తూనికలు కొలతల శాఖ జరిమానాలు విధించడం తోపాటుగా లైసెన్స్ రద్దు వంటి చర్యలు తీసుకుంటామన్నారు. భద్రతతో కూడిన ఆహారం అందించకపోతే వ్యాపా రాలను పూర్తిగా రద్దు చేయాల న్నారు ఈ తనిఖీలలో జిల్లా తూనికల, కొలతల అధికారి విశ్వేశ్వరరావు, జిల్లా ఆహార భద్రత అధికారి రామయ్య, పౌరసరఫరాల శాఖ ఉప తహశీల్దార్లు పాల్గొన్నారు

స్వచ్ఛాంధ్ర అవార్డు రావడంపై హర్షం

ప్రజాశక్తి - కొత్తపేట


అవార్డు అందుకుంటున్న ఆసుపత్రి సూపరింటెండెంట్

స్థానిక ప్రభుత్వాసుపత్రికి 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' అవార్డు రావడంపై ఆసుపత్రి సిబ్బంది, స్థానికులు మంగళవారం హర్షం వ్యక్తంచేశారు. జిల్లాలో ఈ పురస్కారాన్ని దక్కిం చుకున్న ఏకైక ఆసుపత్రి ఇదే కావడం విశేషం. ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ జి.దుర్గాప్రసాద్ కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మెమెంటోతో పాటు ప్రశంసాపత్రాన్ని ఆసుపత్రి సిబ్బందికి అందజేశారు. ఆసుపత్రి లో అందజేస్తున్న మెరుగైన సేవలు, పరిశుభ్రత, నిర్వహణకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది.

ప్రజా సమస్యలపై చర్చించని కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి-రాజోలు



మాట్లాడుతున్న తెన్నేటి కిషోర్

ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూటమి ప్రభుత్వం ప్రజాసమస్యలపై కూడా చర్చించకుండా సభా సమయం అంతా వృథా చేయడం దారుణమని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తెన్నేటి కిషోర్ అన్నారు. మంగళవారం రాజోలులో ఆయన స్వగృహం నందు ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో కిషోర్ మాట్లాడుతూ సుమారు ఎనిమిది రోజుల పాటు జరిగిన శాసనసభ సమావేశాల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు అనుమతితో 120 మంది పైగా శాసన సభ్యులు మాట్లాడారని అన్నారు. కూటమికి చెందిన ఎంఎల్‌ఎలు ప్రజా సమస్యలు పరిష్కారంచేయుటలో గాని, ప్రజా సమస్యలు స్పీకర్ దృష్టికి తీసుకురావడంలోగాని, మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్.జగన్ వెలుగులోకి తీసుకువచ్చిన మెడికల్ కళాశాల ప్రయివేటీకరణ అంశాన్ని గాని సభలో ప్రస్తావించేందుకు ముందుకు రాకపోవడం ప్రజలంతా గమనించారని అన్నారు. సభా సమయం అంతా ఎంఎల్‌ఎలు, మంత్రులు సిఎం చంద్రబాబు నామస్మరణ, మంత్రి లోకేష్ జపంతోనే గడిపారని కిషోర్ ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఎంఎల్‌ఎలు మంత్రుల మెప్పు కోసం కాకుండా ప్రజా సమస్యలపై దృష్టి చేయించాలని కోరారు.


మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న రాష్ట్ర నాయకులు, చేనేతకు కార్మికులు

చేనేత సమస్యలు పరిష్కారమయ్యే వరకూ పోరాటం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం.

రాష్ట్రంలో చేనేత కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించే వరకు పోరాటం ఆపేడి లేదని రాష్ట్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి ఎఐటియుసి పేర్కొన్నారు. ప్రభు త్వం నుంచి రావలసిన సుమారు నైజ4 కోట్లు బకాయిల కోసం చేనేత కార్మికులు అంగర లో చేనేత గణపతి చేనేత సహకార సంఘం వద్ద పది రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరంలో మంగళవారం వారు పాల్గొని సంఘీభావం తెలిపారు. చేనేత కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, కోశాధికారి బత్తూరి మోహన్‌రావు, ఉపాధ్యక్షులు కడుపు కన్నయ్య, సమితి సభ్యులునల్లా రామారావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళతామన్నారు. అనంతరం చేనేత కార్మికులు మోకాళ్ళపై నిలబడి నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రసార కమిటీ ఛైర్మన్ వాసా రామ చేనేత కార్మికులకు తమ సంఘీ భావం తెలిపారు. కార్యక్రమంలో అంగర చేనేత కార్మికులు తేలు సత్య నారాయణ,శలా వీర్రాజు, గుండా రపు సత్య నారాయణ, కొలువుల శివకుమార్, బల్లా కోటేశ్వరరావు, ఎం.గణేశ్వర రావు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి

ప్రజాశక్తి - మండపేట

ద్వారపూడిలో ప్రసంగ తరంగిణి, చేకూరి కాశీ విశ్వనాథ రాజు జడ్‌పి ఉన్నత పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో వాల్మీకి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సవితాల సుబ్రహ్మణ్యం అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో సంస్కృత పండితులు గొర్తి వెంకటరమణ, రామ సుబ్రహ్మణ్యం శర్మ వాల్మీకి కవిత్వ సౌందర్యం అనే అంశంపై సందేశాన్ని అందజేశారు. పండితులు సుబ్రహ్మణ్య శర్మ, జీవశాస్త్ర ఉపాధ్యాయులు కొల్లి గాబ్రియల్‌లను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల మాజీ విద్యా కమిటీ ఛైర్మన్ అడబాల వెంకటరాజు, బుల్లపు అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు గండి స్వామి ప్రసాద్, ఇన్‌ఛార్జి హెచ్ఎం జి.శివభాస్కర్, యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు దంగేటి శ్రీనివాసరావు తదితరులు, పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి - రామచంద్రపురం


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న మత్యకారు లు

ఒఎన్‌జిసి చమురు సంస్థ కార్యకలాపాల వల్ల నష్టపోయిన మత్స్యకారులకు నష్టపరిహారం ఇప్పిం చాలని కోరుతూ కె గంగవరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన మత్స్యకారులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను వివరిస్తూ ఒఎన్‌జిసి అధికారులు నష్టపరిహారం చెల్లించే విషయంలో వివక్ష చూపి స్తున్నారని అన్నారు. దిగువ ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులకు ఇటీవల సంభవించిన దరియాలతిప్ప బ్లో అవుట్ విషయంలో వర్తించే నష్టపరిహారం ఎగువ ప్రాంత మత్స్యకారులకు కూడా వర్తింపజేయాలన్నారు. పైపులైన్ విషయంలో ఇచ్చిన విధంగా బ్లో అవుట్ విషయంలో కూడా నష్టపరిహారం గతంలో మాదిరిగా వర్తింప చేయాలని మత్స్యకారులకు నష్టపరిహారం పంపిణీలో అసమానతలు పాటిస్తున్నారని అన్నారు. యానాం వద్ద పైపులైన్ వేసి డ్రెడ్జింగ్ చేయడం వల్ల తామంతా జీవనోపాధి కోల్పోయామన్నారు. ఒఎన్‌జిసి చమురు సంస్థ కొత్తగా మరో పైపులైన్ వేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని, గతంలో పైపులైను వేసినప్పుడు ఇచ్చిన నష్టపరహారాన్ని అన్ని మత్స్యకార గ్రామాలకు ఇచ్చేలా చూడాలని కోరారు.

అధికారులతో మాట్లాడతాను: మంత్రి సుభాష్

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ మత్స్యకారులు నష్టపోకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఎపి మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి చిట్టిబాబు, పెమ్మాడి సత్తిబాబు, ఓలేటి సుబ్రహ్మణ్యం, దోమ ఆది నారాయణ, పెమ్మాడి సాల్మన్ రాజు, పంతాడి రమేష్ వర్మ, కోటిపల్లి, కూళ్ల, దంగేరు, మసకపల్లి, బ్రహ్మపురి, వాసాల రేవు, కోట తదితర గ్రామాల మత్స్యకారులు పాల్గొన్నారు.